# అయ్యారే..!

**ఐతా చంద్రయ్య**

"అయ్యారే!... ఆశ్చర్యం.. అద్భుతం!"

కాలం కౌగిట్లో కరిగిపోయిన ఐదేళ్ల తర్వాత, శ్రావణశుక్రవారం నాడు... లక్ష్మీదేవిలా తనింట్లోకి నడిచొస్తున్న ప్రాణస్నేహితురాలు కన్పించగానే, మందాకినిలో చిలిపిదనం చెంగలించింది. మనసు లేడికూనలా గంతులేసింది. ఒక్క ఉదుటున ఎదురెళ్లి ఆప్యాయంగా గుండెలకు హత్తుకుంది.

సర్కారు దవాఖానా డాక్టరైన శ్రీవారి ట్రాన్స్ఫర్‌మీద ఆ సిటీకొచ్చి మూడ్రోజులైనా ప్రాణస్నేహితురాలిని ఫోన్‌లోనే తప్ప, పర్సనల్‌గా కలుసుకునే అవకాశం రాలేదు. ఇప్పుడు తానే ప్రత్యక్షమైంది.

"ఏమే రోకలీ! నూకలిస్తా మేకలు కాస్తావా!" స్వేచ్ఛావిహంగాల్లా గడిపిన రోజుల్ని నెమరేసుకుంటూ బుగ్గ గిల్లింది. చంకలో రబ్బరు బొమ్మలాగున్న పసిదాన్ని ఆత్రంగా అందుకుని లేత బుగ్గల మీద ముద్దులవర్షం కురిపించింది. వాళ్లిద్దరూ ఒకే హాస్టల్ రూంలో ఉంటూ ఒకే కాలేజీ క్షేత్రంలో విద్యావ్యవసాయం సాగించారు. పెళ్లిళ్లవగా ఎవరి గూటికి వాళ్లెగిరిపోయారు. హాస్టల్ మేట్సు ఆటపట్టింపులో రోహిణి రోకలిగా సెటిలైంది.

రోహిణి పెదాల మీదో బలవంతపు చిరునవ్వు మెరిసి వేడిపెనమ్మీద నీటిచుక్కలా మాయమైంది. హేండు బ్యాగు పక్కన బెట్టి మొదలునరికిన చెట్టులా సోఫాలో కూలబడింది. ఆలోచనలు గవర్నమెంటాఫీసు సూపర్వైజరైన భర్త చుట్టూ వలయాలుగా తిరుగుతున్నాయి.

అల్లరిలో అందె వేసిన చెయ్యనుకునే రోహిణి ఇలాగైందేమిటీ? మందాకినికేమీ అర్థం కాలేదు.

000

"కన్నెవం నసు కొంటె కోర్కెలు సాకారమయేది కట్టుకన్నవాడి కౌగిట్లో కరిగిపోయేటప్పుడే. ఆ ముద్దుమురి'పాల' కమ్మదనం కోరుకునేది కడుపు పండాలని. ఆడజన్మ సార్థకమయేది 'అమ్మా!' అనే తియ్యని పిలుపుతో."

మొదటి కాన్పుకు తనను పుట్టింటికి పంపిస్తూ భర్త శ్రీనివాసు అన్నమాటలు, కడుపు పంట పసిపాపతో మెట్టినింటికొస్తున్న రోహిణికి గిలిగింతలు పెట్టాయి. అన్నయ్యతో రైలు ఆటోలో కూచుంది.

ఐదో నెలలో అడుగు పెట్టిన చిన్నారి కూతురు చెంపలు నిమురుతూ "మనం మనింటికెళ్తున్నాం బుజ్జీ!" చెవిలో చెప్పింది.


పాపకేమర్థమైందో గాని కిలుక్కున నవ్వింది. ఆడజన్మ కింత కంటే ఇంకేం కావాలి? అనుకుంటూ మురిసిపోయింది.

ఇంటికి తాళం కప్ప వేలాడ్తోంది. తన దగ్గరున్న తాళం చెవి అన్నయ్య కందించింది.

"బావగారు ఆఫీసుకెళ్లినట్టుంది" అంటూ తాళం తీశాడు.

"ఆయన ఇంట్లో ఉంటే ఈ పాటికి ఎగిరి గంతేసే వారన్నయ్యా!" అంది, పాపను మంచమ్మీద పడుకోబెడుతూ.

కాఫీ తాగి అన్నయ్య వెళ్లిపోయాడు.



ఆపసోపాలు పడుతూ శ్రీనివాసు ఇంటికొచ్చేసరికి రాత్రి చిక్కబడింది.

పసిపాప పాలు తాగి నిశ్చింతగా నిద్రలోకి జారుకుంది.

మళ్లీ ఈయన అల్లరి...ఏ క్షణాన్నైనా వెనక నుంచి వచ్చి... మధురోహల గిలిగింతల్లోంచి తేరుకుంది.

"ఎలాగున్నారండీ?" లుంగీ అందిస్తూ అడిగింది.

"ఇదో... ఇలాగున్నాను" నవ్వాలనే ప్రయత్నంలో నిట్టూర్పు వెలువడింది. శ్రీనివాసు గొంతులో ముందటి గమకం లేదు.

"నేనీ రోజు పాపతో వస్తున్నానని తెలుసు గదా!" నున్నని బుగ్గల మీంచి సన్నని సిగ్గులు జారిపోతుంటే గుండె మీద ఒరిగిపోయింది. ఆరు నెలల తర్వాత ఈ హాయి... నందనవనంలో విహరిస్తున్నట్టుంది. చేతులు భుజాల మీదున్నాయి.

"ఆc.. ఆc.. తెలుసనుకో..." భుజాల మీది చేతుల్ని నాజూగ్గా పక్కకు జరిపి, దూరం జరిగాడు.

మధుమాసంలో మావిచిగురు భోంచేస్తున్న కోయిల గొంతులో వేపకాయ ఇరుక్కున్నట్లైంది. రోహిణి ఎద పొదలో అలజడి ఛాయలు.

"రండి... భోంచేద్దాం" చెయ్యందుకుంది.

"న్నే... నే.. నేను పార్టీకెళ్లాను. నువు భోంచెయ్" విడిపించుకుని గదిలో కెళ్లిపోయాడు.

కన్నకూతురు మొహాన్ని కన్నెత్తైనా చూడకుండా మంచమ్మీద ఒరిగిపోయాడు.

ఈయనకేమైందీ? రోహిణి మనసు చివుక్కుమంది.

మూడ్రోజులు పుట్టింటి కెళ్లొస్తే మూడు యుగాలు గడిచినట్టు.. గిలిగింతలుపెడుతూ గమ్మత్తుగా ఎగబడేవాడు. రెచ్చిపోయి ఏదేదో చేసేవాడు.

మోజు తీరిందా? శ్రీనివాసుని హృదయ పీఠమ్మీద ఏ బీబీనాంచారో తిష్ఠ వేయలేదు గదా! అలా అయుండదు. ఆఫీసులో బాగా పంజేసి అలిసిపోయింటాడు. మనిషి ఓడిపోయింది. మనసు రాజీ పడింది. వంటిల్లు సర్దేసి పాప పక్కన ఒరిగిపోయింది.

మర్నాడు... నిన్నటి అనుభవాన్ని నీటిబుడగగా భావించి భవిష్యత్తు బాట వైపు దృష్టి సారించింది. ఇంట్లో అతను తప్ప మరో మనిషి లేనట్టుగా యాంత్రికంగా తయారై వెళ్లిపోయాడు. ఆఫీసు కెళ్లే ముందు మెత్తని పెదాలతో, సుతిమెత్తని

పెదాల మీద రోజువారీ మామూలు... మరిచి పోయింటాడు. అయినా... ఎప్పుడూ అరవిరిసిన గులాబీలా గుండె ఆ మొహం మ్మీద ఆ నాటి కళ లేదేమిటీ? మనిషిలో ఏదో మార్పు గోచరిస్తోంది. అయిదున్నర లోగా ఇంటికొస్తాడు గదా! రాగానే ఏదన్నా సినిమాకు లాక్కెళ్లాలి అనుకుంది.

రాత్రి ఎనిమిది తర్వాత పిల్లినడకతో వచ్చాడు. చేతిలో మల్లెదండ కూడా లేదు. ట్యూబు లైటు వెలుతురులో ముఖవర్చస్సు మబ్బు పట్టిన ఆకాశం లాగుంది.

"ఇదో చూడండి. మన బంగారు తల్లి ఎంత ముద్దొస్తుందో!" కాళ్లూ చేతులాడి స్తున్న పాపనందించబోయింది.

"నేనేం చూడాలటా? నిద్ర ఋచ్చు" చిర్రాగా తానే లుంగీ అందు కున్నాడు. చేదు మందు తింటున్నట్టు మూడు ముద్దల్లో భోజనం ముగిం చాడు. "తిన్నావా?" అని కూడా అడగలేదు. జోకులు విసురుకుంటూ, సరససంలా పాలతో కలిసి భోంచెయ్యక ఎన్ని రోజులైందో! ఏడుపొచ్చి నంత పనైంది. నాలుగు మెతుకులు గతికి, వంటిల్లు సర్ది వచ్చేసరికి అటు వైపు తిరిగి పడుకున్నాడు. మాటలు కూడా లేవు.

ఐదారు రోజులు అదే తంతు.

భార్యాభర్తల అనుబం ధాన్ని ఆడది గాజుబొమ్మలా కాపాడుకుంటుంది. మగమ హారాజు అలా కాదు. బంధా లన్నీ తాత్కాలికమే అనుకుని, అనురాగాన్ని హాకీ బాల్‌గా మార్చేసి, నిర్లక్ష్యమనే స్టిక్‌తో నిరంతరం ఆడుకుంటాడు. ఈ మధ్య పత్రి కలో చదివింది నిజమేనేమో!

రోజులు గడిచే కొద్దీ హృదయసముద్ర ఘోష సునామీగా రూపాంతరం చెందు తోంది. ఆదివారం నాడు గూడా అదే వేలా సిటీతో తయారై బయటి కెళ్లబోతుంటె అడ్డు కుంది. "ఇవ్వాళ్ల పాపతో బయటికెళ్లి సర దాగా గడిపేద్దామండీ!" ప్రతిపాదించింది.

చట్టసభలో ప్రైవేటు బిల్లులా ప్రతిపాదన వీగిపోయింది.

"పోనీ... సినిమాకన్నా వెళ్దామండీ!"

"ఎందుకటా?" కుర్చీలో కూలబడ్డాడు.

"ఎందుకేమిటీ! నేనొచ్చినప్పట్నుంచీ గమ నిస్తున్నాను. మీరు ముందట్లా లేరు. పాప బారసాలకు మా ఊరొచ్చినప్పుడు హుషారు గానే ఉంటిరి గదా!" కుర్చీ పక్కకు జరుపు క్కూమంది.

"ఇప్పుడేమైందనీ? ఇంట్లో సరకులు నిండుకుంటే లిస్టు రాసివ్వు. పట్టుకొస్తా" మొహం పక్కకు తిప్పుకున్నాడు.

"లిస్టు రెడీగా ఉంది. నిండుకున్న ఆ సర కులు బజార్లో దొరకవు." అతని మొహాన్ని తన వైపు తిప్పుకుంది.

"బజారులో దొరకనివా? అవేమిటీ?" కళ్లు దించుకున్నాడు.

"భర్త ప్రేమానురాగాలు. పాపకు కన్న తండ్రి ముద్దూ ముచ్చట."

"అబ్బా... ఇప్పుడేమైందటా?"

"ఏమైందో మీరే చెప్పాలి. మీరెందుకిలా అంటకుండా, ముట్టకుండా ఉంటున్నారో కారణం చెప్పాలి." ఉక్రోషం ఉబికొస్తోంది.



"నేనేమైనా పొరపాటు చేశానా? మా పుట్టింటి వాళ్లేమన్నా అగౌరవపరిచారా?" లోపలి సునామీ పైకొచ్చి కళ్లల్లో కరుగు తూంటే గొంతు జీరబోయింది.

"అదేం లేదే!"

"మరి... మాకెందుకీ శిక్ష?"

"శిక్షనా?" నిర్వేదపు చిరునవ్వు. "నువ్వే దేదో ఊహించుకుని బాధపడొద్దు. పాపను జాగ్రత్తగా చూసుకో." ఏదో గుర్తుకొచ్చినట్టు గబుక్కున లేచి వెళ్లిపోయాడు. ప్రయత్నా లన్నీ బూడిదలో పన్నీరైపోతున్నై.

మరిన్ని రోజులు మొహమాటంగా గడిచాయి.

భర్త నిరాదరణకు మించిన శిక్ష భారత స్త్రీకి మరొటి లేదు. అనురాగబంధం ముడులు వదులైన భార్యాభర్తల జీవనశైలి, ఏనుగు మింగిన వెలగపండు లాంటిది.

భగవంతుడా! మా పచ్చని సంసారంలో ఏమిటీ చిచ్చు? నేనేం పాపం చేశాను? బోసి నవ్వుల వెలుగుల్లో కేరింతలు కొడుతూ కన్న తండ్రి గుండెల మీదాడుకోవాల్సిన పసికూన కెందుకీ దుర్గతి? ఎందుకీ శాపం? కుమిలిపో యింది.

సహనం హద్దులు దాటింది. ఆవేశం లోంచి ఆవేదన పొంగుకొచ్చింది. టిఫిన్ కోసం డైనింగ్ టేబుల్ ముందు కూచున్న భర్తకు వేడి ఇడ్లీలు, కొబ్బరి చట్నీ వడ్డిస్తూ.

"ఏమండీ!" ఆవేశాన్నంతా గొంతులో బందీ చేసి "మీకిది న్యాయంగా ఉందా?" దీనంగా అడిగింది. కళ్లలోకి చూడాలనే ప్రయత్నం విఫలమైంది.

"ఏమైంది రోహిణీ?" తానే తలెత్తి చూశాడు.

ఆ కళ్లల్లో మునుపటి కాంతిరే ఖలు మచ్చుకైనా లేవు. చూపుల్లో చురుకుదనం కొరవడి కొడిగట్టిన దీపాల్లాగున్నాయి.

"మీరు ముందట్లాగా లేరు. మిమ్మల్ని చూస్తే భయమేస్తుంది. ఆఫీసులో ఏదన్నా గొడవనా? ఎవరన్నా బ్లాక్ మెయిల్ చేస్తు న్నారా? ఒకరి కష్టసుఖాల్లో ఒకరం పాలు పంచుకుంటామని పెళ్లిలో ప్రమాణాలు చేశాం గదా?" చేతులు పట్టుకు బతిమాలింది.

చూపులు నేలకు వాలినై.

"అదేమీ కాదు..."

"ఆడపిల్ల పుట్టిందని అలకనా?"

"అలకైనా, గిలకైనా అది మన చేతుల్లో లేదు గదా. పసిదాని గురించి అట్లా అనుకోవడం పాపం గదా!"

"నిజమే! మరేమిటిదంతా?"

"అంతా... నా దురదృష్టం!" నేలక్కొట్టిన బంతిలా లేచి చరచరా వెళ్లిపోయాడు. ఇడ్లీలు ప్లేట్లోనే చల్లారిపోయినై. ఆవేశం అడుగంటిపోయింది.

ఇప్పుడేం చెయ్యాలి? ఎవరి నాశ్రయిం చాలి? నెత్తి కొట్టుకుంది. మనసు పొరల్లో మందాకిని మెదిలింది.

000

ఆ శనివారం నాడు శనేశ్వరుడు నెత్తి మీద కూచున్నాడేమో... పేరుకుపోయిన ఫైళ్లతో కుస్తీ పడుతూ బిజీగా ఉన్నాడు శ్రీనివాసు.

"శ్రీనివాసుగారూ!" స్నేహితుడు, [illegible] క్లబ్బు కార్యదర్శి వచ్చి ముందు కూచు న్నాడు. "రేపు ఆదివారం మా క్లబ్ తర పున రక్తదానశిబిరం ఏర్పాటు చేశాము. మీరు గూడా ఈ పుణ్యకార్యంలో పాల్గొని రక్తదానం చెయ్యండి."

"తప్పకుండా చేస్తా..."

**మిగతా వచ్చేవారం**